# రంజాన్ అంటే ప్రేమ, త్యాగం,స్నేహం

● రంజాన్ వేడుకలలో పాల్గొన్న గుండ్రపల్లి సర్పంచ్ బోల్ల యాదలక్ష్మి- శివకుమార్.



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో రంజాన్ పర్వదిన వేడుకలో పాల్గొన్న, గ్రామ సర్పంచ్ బోల్ల యాదలక్ష్మి–శివకుమార్, గ్రామ ఉపసర్పంచ్ పటాన్ కాసిం,వార్డు సభ్యులు, మత పెద్దలు సదర్ సాబ్ షేక్ యాకుబ్, మౌలి సాబ్ మరియు గ్రామ ముస్లిం పెద్దలు షేక్ చందాసాబ్ షేక్ కరీం పటాన్ మౌలానా పటాన్ గోరమియా షేక్ మౌలానా షేక్ సఫీర్ పట నూర్జాన్ పటాన్ చిన్న మౌలానా ఇంకా ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు,పోలీసు సిబ్బంది రంజాన్ పండుగ వేడుక ల్లో అందరు పాల్గొన్నారు. గుండ్రపల్లి ప్రజలకు అందరికీ గ్రామ పంచాయతీ తరపున రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన గుండ్రపల్లి గ్రామసర్పంచ్ బోల్ల యాదలక్ష్మి –శివకుమార్.

# శుభాకాంక్షలు తెలిపిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 21:** రంజాన్ పండగ సందర్భంగ మీర్ఖాజా సోదరులు హైమద్,యాసిన్,లువారి స్వగృహం లోఏర్పాటు చేసిన రంజాన్ వేడుకలలో పాల్గొని శు భాకాంక్షలు తెలియచేసిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్లజయసుధస్వామి ,కాటపల్లి యాదయ్య మాజీ సర్పంచ్,రాస వెంకటేష్, సింగణబోయిన జంగయ్య,మంటి లింగస్వామి,రవ్వ నర్సింహా, సింగణబోయిన మల్లేష్,గన్నేబోయిన శ్రీనివాస్,కొమ్మగోని వెంకటేష్, కొమ్మగోని అశోక్, బొల్ల నాగరాజు,బోనగిరి శ్రీనివాస్,చిన్నపాక సురేష్, కంటేశ్వర్ రమేష్, వెలకుర్తి జానాచారి,రాధారపు మల్లేశం,నాగు నర్సింహా,బబొల్ల మచ్చి , బోదాస్ నరేష్,బుడ్డ యాదగిరి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు .

# రంజాన్ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 21:** రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లి మైనార్టీ నాయకుడు ఎండి యూసుఫ్ కి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాధ లింగస్వామి కట్టంగూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చెరుకు యాదగిరి కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గంగుల నాగరాజుకి ఘన సన్మానం

**తొలి అక్షరం//బేతంచెర్ల (మార్చి 21):** ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల రామకృష్ణ డిగ్రీ కాలేజీ స్వామి వివేకనంద ఆడిటోరియంలో జరిగిన కవిసమ్మేళనంలో అవధానములో విశేషంగా కృషి చేస్తున్న డాక్టర్ గంగుల నాగరాజు గారికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. పద్య కవిత్వంలో అప్పటికప్పుడు గురువులపై, నంద్యాలజిల్లాపై, వచనకవితపై రాసిన కవితల పలుకులు అందరిని అలరించాయి. సరళ పదాలతో శ్రోతలను రాగయుక్త పద్య ప్రవాహంతో ఆకట్టుకున్న అష్టావధాని, కవి డాక్టర్ గంగూల నాగరాజు పాత్రను స్తుతిస్తూ సన్మానం చేయడం జరిగింది. కార్య క్రమంలో కళారాధన సంస్థ గుర్రాల రవి కృష్ణ గారు, రామ చంద్ర రావు, శ్రీనివాసమూర్తి గారు, సహదేవుడు గారు మరియు తదితర పట్టణ ప్రముఖులు కవులు, రచయితలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

● తెలియజేసిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి







**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ లో స్థానిక ముస్లిం సోదరులు షబ్బీర్ వారి ఇంటికి విచ్చేసి పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియ చేసి వారి అతిత్యం స్వీకరించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి, వారి తో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నర్సంపేట టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ సర్పంచ్ హరిప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మేరాబోయిన రమేష్ మహ్మద్ ఖలీల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మహిళ కాంగ్రెస్ నాయకులు ధోని కీర్తన మమత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి గుంటుపల్లి ప్రభాకర్ రావు చల్లా పాపి రెడ్డి కొనిజెటి బిక్షపతి కొంగర వేణు మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ ఎస్ డి శమీమ్ మహ్మద్ ఇబ్రహీం ఖాన్ షఫీక్ మహ్మద్ అన్వర్ మహ్మద్ ఆఫ్జల్ అహ్మద్ అమిర్ రఫిక్ బాల్నే ప్రశాంత్ గరికపాటి కృష్ణ రావు చల్లా కిషన్ రెడ్డి రావుల భాస్కర్ రెడ్డి ముచ్చా వెంకటేష్ రెడ్డి కున్సత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణకు సన్నాహాలు

**మార్చి 27న అభిజిత్ లగ్నంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా**

**భక్తులకు అన్నప్రసాదం సాయంత్రం ఊంజల్ సేవ, దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 21:** నిజాంపేటలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మార్చి 27వ తేదీ శుక్రవారం నాడు అభిజిత్ లగ్నమందు ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది.ఉదయం 10:00 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. సాయంత్రం 6:00 గంటల నుండి ఊంజల్ సేవ (ఉయ్యాల సేవ) మరియు దీపోత్సవం కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనున్నాయి.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రాము పంతులు మాట్లాడుతూ, "శ్రీ సీతారాముల తిరుకళ్యాణాన్ని దర్శించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, ఐశ్వర్యం, శాంతి కలుగుతాయి. భక్తులు భక్తి భావంతో పాల్గొని ఈ దివ్య కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి. సనాతన సంప్రదాయాలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని తెలిపారు.కళ్యాణంలో పాల్గొనదలచిన భక్తులు తమ గోత్ర నామాలను ముందుగానే ఆలయ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే అన్నదానం లేదా ఇతర సేవా కార్యక్రమాల కోసం విరాళాలు నగదు, వస్తువులు లేదా బియ్యం రూపంలో సమర్పించవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం ఆలయ ఆఫీస్ ఇన్–చార్జ్ బి.పి. రెడ్డి (9650123750), ప్రధాన అర్చకులు శ్రీరామ పంతులు (9704830355, 9859622956) ను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

● తెలిపిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 21:** రామన్నపేట మండల కేంద్రంలోని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే చాందు గారి నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్ధనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య బండ శ్రీనివాస్ రెడ్డి చొప్పరి నరసింహ బాలగోని నరసింహ ఆవుల నరేందర్ ఎండి అజాజ్ ఖాన్ మంటి లింగస్వామి ఆవుల శ్రీధర్ రాస వెంకటేశ్వర్లు బొలుగుల కృష్ణ జాల అమరేందర్ రెడ్డి నల్ల సైదులు ఎండి మోసబ్ బాసాని రాజు ఎండి ఆరిఫ్ లింగస్వామి పావిరాల నరసింహ రైమహన్ భరత్ యాదగిరి పాల్గొనడం జరిగింది



# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

● తెలియజేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్





**తొలి అక్షరం/ నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఈద్గా లో స్థానిక ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,సర్పంచ్ హరిప్రసాద్,నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ సార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మేరాబోయిన రమేష్, మహ్మద్ ఖలీల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు కొనిజెటి బిక్షపతి,కొంగర వేణు మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ ఎస్ డి శమీమ్ మహ్మద్ ఇబ్రహీం ఖాన్ షఫీక్ మహ్మద్ అన్వర్ మహ్మద్ ఆఫ్జల్ బాబర్ బాల్నే ప్రశాంత్ కున్సత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అవార్డు అందుకోబోతున్న డా. రాజ్ కుమార్ జాదవ్ సేవా స్ఫూర్తికి ప్రతిష్టాత్మక గౌరవం

● మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, లంబాడ ఐక్యవేదిక( లైవ్ ) వరంగల్ జిల్లా అధ్యక్షులు





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణకు చెందిన ప్రముఖ వైద్యుడు, సామాజిక సేవకుడు డా. రాజ్ కుమార్ జాదవ్ జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణం. ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న అంకితభావం, నిస్వార్థ వైద్య సేవలు, సమాజంలోని అన్ని వర్గాల పట్ల చూపుతున్న మమకారం ఆయనను ఈ గౌరవానికి అర్హుడిగా నిలబెట్టాయి.ప్రభుత్వ అధికారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మరోవైపు ప్రజా మరియు కుల చైతన్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఆయన సేవా తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తన వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా, సేవా మార్గంగా భావించి నిరంతరం కృషి చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ నేపథ్యంలో "గ్లోబల్ గోర్ అసోసియేషన్" బంజారా సోషల్ & కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ఎంపిక కావడం విశేషం. కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లాలో నిర్వహించబడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో డా. రాజ్ కుమార్ జాదవ్ పాల్గొని అవార్డును స్వీకరించనున్నారు.సమాజానికి అంకితభావంతో సేవలందిస్తూ, తన కృషితో అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్న గౌరవనీయులు డా. రాజ్ కుమార్ జాదవ్ వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ (లైవ్) అధ్యక్షులు వరంగల్ జిల్లా.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 21:**రాష్ట్రంలోని మరియు కొడకండ్ల మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ, దానగుణం, మరియు సహనానికి ప్రతీకగా నిలిచే ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పవిత్రమైన ఉపవాస దీక్షలు మనసులకు పవిత్రతను చేకూర్చడమే కాకుండా, సమాజంలో సోదరభావాన్ని మరియు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ పవిత్ర మాసం మీ అందరి ఇళ్ళల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాన్ని నింపాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. రంజాన్ పండుగ మనందరినీ ప్రేమ, దయ మరియు సేవా దృక్పథం వైపు నడిపించాలని, అందరి ఆశయాలు నెరవేరాలని కోరుకుంటున్నాను అని యాకేష్ యాదవ్ తెలిపారు.

## కొడకండ్ల మండల ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**● తెలిపిన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోలగాని శివ గౌడ్**



**తొలి అక్షరం /కొడకండ్ల మార్చి 21:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని కొడకండ్ల మండలంలోని ముస్లిం సోదర సోదరీ మణులందరికీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోలగాని శివ గౌడ్ హృదయపూర్వక ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దానగుణం, భక్తికి ప్రతీక రంజాన్ పండుగ అని కొనియాడారు. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు ముగించుకుని జరుపుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిం చారు. అల్లాహ్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అనుకున్న లక్ష్యాలను ప్రతి ఒక్కరూ సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య శాంతి, సామరస్యం మరింత పెంపొందాలని ఆయన ఈ సందర్భంగా ప్రార్థించారు.

## రామవరంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**● ముస్లిం సోదరుల ఆతిథ్యం స్వీకరించిన సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్**




**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామవరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శనివారం నాడు గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ గ్రామంలోని ముస్లిం సోదరుల నివాసాలను సందర్శించి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ పెద్దలు ఎండి అలీ సాబ్ యాకూబ్, ఎండి యాకూబ్, మరియు ఎండి పాషా నివాసాలకు వెళ్లిన సర్పంచ్ మరియు ఇతర నాయకులకు వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన సర్పంచ్, ముస్లిం సోదరులతో కలిసి 'షీర్ ఖుర్మా' సేవించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం రామవరం గ్రామ ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కర్నూరి శివారెడ్డి, మచ్చ భూపాల్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎడెల్లి మహేందర్, మాజీ వార్డు సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంతల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి నిధులు

**సిఎను ఒప్పించి బిసి బడ్జెట్ నుంచి నిధుల కేటాయింపు**

**- రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి హామీ**

**పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్**





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి పెరిక సంఘం ఆత్మగౌరవ భవనానికి నిధులు మంజూరు ఇప్పించాలని ,సీఎం ను ఒప్పించి బీసీ బడ్జెట్ నుంచి నిధులు కేటాయింపు చేయాలని మనవి చేసిన పెరక సంఘం అధ్యక్షులు ఘటిక విజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్ తో ప్రత్యేకంగా సమావేశం,ఆత్మగౌరవ భవనం నిర్మాణం, బడ్జెట్లో నిధుల కేటాయింపుపై చర్చపెరిక కులంలో సామాజిక స్పృహ అందరికీ ఆదర్శం అని కితాబుఆత్మగౌరవ భవనం నిర్మించుకున్న మొదటి వారిగా పెరిక కులం నిలిచింది.బాలికల కోసం ప్రత్యేకంగా హాస్టల్ నిర్మించడం అభినందనీయంబాలికల హాస్టల్ శంఖుస్థాపనకు వస్తానని ప్రకటన, వేం నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన పెరిక సంఘం నాయకులు.కోకాపేటలో నిర్మిస్తున్న పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి త్వరలోనే నిధులు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, బిసిల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ నుంచి పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి నిధులు విడుదల చేస్తామని మాటిచ్చారు. ఇటీవలే వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగాఎన్నిక కావడంతో, ఆయనతో ఉన్న మిత్రుత్వంతో అభినందించడానికి పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ , అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్ 2026 మార్చి 21 శనివారం ఉదయం హైదరాబాద్ లో సమావేశమయ్యారు. కోకాపేటలో నిర్మిస్తున్న పెరిక కుల ఆత్మగౌరవ నిర్మాణ పురోగతిని ఈ సందర్భంగా నాయకులు నరేందర్ రెడ్డి కి వివరించారు. ఇటీవలే నాలుగో స్లాబ్ వేసుకున్నామని తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా వేం నరేందర్ రెడ్డి కి చూపించారు. ఇప్పటి వరకు పెరిక కుల పెద్దలు అందించిన ఆర్థిక సహాయంతోనే నిర్మాణాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. ఇంకా భవన నిర్మాణానికి చాలా వ్యయం అవుతుందని, దాతలు ఇచ్చిన విరాళాలకు తోడుగా ప్రభుత్వం కూడా నిధులు కేటాయిస్తే, ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు అభ్యర్థించారు. దీనికి వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. మిగతా కులాలు ఇంకా భవన నిర్మాణం ప్రారంభించకున్నప్పటికీ పెరిక కులం మాత్రం నాలుగో స్లాబ్ వేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. పెరిక కులంలో సామాజిక స్పృహ, విద్య పట్ల అవగాహన ఎక్కువని, అందుకే ఇది సాధ్యమయిందని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి, పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తప్పక నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఖైరతాబాద్ లోని పెరిక విద్యార్థి వసతి గృహం మాదిరిగానే ఎల్.బి. నగర్ లో బాలికల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మిస్తున్న విషయాన్ని సంఘం నాయకులు వేం నరేందర్ రెడ్డికి వివరించారు. త్వరలోనే శంఖుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, తప్పక హాజరు కావాలని నాయకులు కోరారు. దీనికి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. బాలికల కోసం ప్రత్యేకంగా హాస్టల్ ఏర్పాటు చేయడం చాలా మంచిదని, ఈ సమయంలో అది అత్యవసరం అని చెప్పారు. మిగతా కులాలకు పెరిక కులం ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఇటీవలే రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారిని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# నరసింహులపేట 'చిన్న తిరుపతి'లో అర్చకుల అరాచక పర్వం: భక్తకోటి ఆగ్రహావేశాలతో రణరంగమైన వేంకన్న సన్నిధి!

**పవిత్ర శనివారం నాడే ప్రధాన అర్చకుల గైర్హాజరు.. గంటల తరబడి క్యూలైన్లలోనే భక్తుల పడిగాపులు!**


**దర్శనం కాక చిన్న పిల్లలు, వృద్ధుల అల్లాటప్పా.. అర్చక స్వాముల 'అంతా మా ఇష్టం' వైఖరిపై ధ్వజం!**

**గాలికి ఎగిరిన నిబంధనలు.. నిద్రపోతున్న దేవాదాయ శాఖ, కనుచూపు మేరలో లేని కార్యనిర్వహణాధికారి!**

**ప్రభుత్వ ఆదాయానికి గండి, ఆలయ పవిత్రతకు భంగం.. అస్తవ్యస్తంగా మారిన 'చిన్న తిరుపతి' పాలన!**

**నందనాచార్యులపై వేటు వేయాల్సిందే.. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించబోమని హెచ్చరిక!**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 21:** నరసింహులపేట: తెలంగాణ రాష్ట్రంలోనే పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట 'చిన్న తిరుపతి'గా వెలుగొందుతున్న నరసింహులపేట శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం నేడు వివాదాలకు నిలయమైంది. భక్తి పారవశ్యంతో పులకించాల్సిన క్షేత్రం, అధికారుల నిర్లక్ష్యం మరియు అర్చకుల బాధ్యతారాహిత్యం కారణంగా భక్తుల నిరసనలతో హోరెత్తింది. అత్యంత పవిత్రమైన శనివారం రోజున స్వామివారికి అర్చనలు చేయించుకుందామని సుదూర ప్రాంతాల నుండి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుని వచ్చిన భక్తులకు కన్నీళ్లే మిగిలాయి.**అర్చకులు లేని ఆలయం.. ఆగ్రహంలో భక్తులు!** నెలకు వచ్చే మూడు నాలుగు శనివారాలు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైనవి. సరిగ్గా ఈ రోజే ప్రధాన అర్చకులు నందనాచార్యులు ఆలయంలో కనిపించకపోవడం గమనార్హం. తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో వేచి ఉన్న వందలాది మంది భక్తులు, అర్చన చేసేవారు లేక గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. చిన్న పిల్లలు, వృద్ధులు సైతం క్యూలైన్లలో పడిగాపులు కాస్తున్నా, అర్చకులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై భక్తులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "అర్చకులు అంతా మా ఇష్టం అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు.. అడిగే నాథుడే లేడా?" అంటూ భక్తులు దేవస్థాన ప్రాంగణంలోనే నిరసనకు దిగారు.**దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నా.. ఆగని అరాచకాలు!** ఈ దేవాలయం రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలు మాత్రం ఎక్కడా అమలు కావడం లేదు. ప్రధాన అర్చకులు లేని సమయంలో అర్హత లేని వ్యక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తుండటం, స్వామివారి ఆభరణాల భద్రత మరియు ఆలయ పవిత్రతపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) కార్యాలయంలో కనిపించక పోవడం, సిబ్బందిపై పట్టు కోల్పోవడం వల్లనే ఈ అస్తవ్యస్త పరిస్థితులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వేముల జైపాల్ రెడ్డి పర్యవేక్షణ ఉన్నా, క్షేత్రస్థాయిలో అరాచకాలు రాజ్యమేలుతున్నాయి. **అధికారులు స్పందించాల్సిందే!** శనివారం వంటి రద్దీ రోజుల్లో కూడా కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, ఆలయ ప్రతిష్టను మంట గలుపుతున్న బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. సమయ పాలన పాటించని అక్షితులపై, విధులకు గైర్హాజరైన నందనా చార్యులపై వెంటనే వేటు వేయాలని, భక్తులకు సరైన దర్శన సౌకర్యాలు కల్పించాలని భక్తకోటి ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది.

# ఉప్పరపల్లిలో మత సామరస్య మహోత్సవం గంగా-జమున సంస్కృతికి జీవంత ప్రతిరూపం 'దావతే ఇప్తార్'

**సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇప్తార్ విందు**


**ముస్లిం సోదరులతో ఏకతా సందేశం పంచుకున్న సమ్మయ్య గౌడ్**

**గ్రామంలో సోదరభావం వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వేదిక**

**రంజాన్ త్యాగం, ఐక్యతకు ప్రతీక' సమ్మయ్య గౌడ్**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 21:** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామం మత సామరస్యానికి మారుపేరుగా నిలుస్తూ, గంగా-జమున తహజీబ్ సజీవంగా ప్రతిఫలించిన అరుదైన ఆధ్యాత్మిక వేడుకకు వేదికైంది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'దావతే ఇప్తార్' కార్యక్రమం గ్రామ ప్రజల హృదయాలను తాకుతూ కన్నుల పండువగా జరిగింది. ఈ పవిత్ర సమాగమంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, హిందూ-ముస్లిం సోదరభావం ఒకే వేదికపై ప్రతిధ్వనించింది.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ముస్లిం సోదరులకు స్వయంగా ఇప్తార్ విందు వడ్డించడం ద్వారా తన వినమ్రత, సేవా తత్వాన్ని చాటుకున్నారు. ఆయన సమక్షంలో ఏర్పడిన ఆధ్యాత్మిక వాతావరణం, పరస్పర గౌరవం గ్రామ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, "స్థానిక కాంగ్రెస్ వార్డు ప్రతినిధులు తండ సంపత్ గౌడ్, పలుస పద్మా వెంకన్న గౌడ్, కంచ రాజు కుమార్, బోనగిరి జ్యోతి, జనిగల అనిల్, యూత్ ఉపాధ్యక్షులు పలుస రాకేష్ గౌడ్, షబ్బీర్ కోరిక మేరకు, వారిపై ఉన్న ప్రేమ, గౌరవంతో ఈ ఇప్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించే భాగ్యం కలగడం అల్లాహ్ కృప వల్లే సాధ్యమైంది" అని తెలిపారు.రంజాన్ మాసం క్రమశిక్షణ, త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ, "కులమతాలకు అతీతంగా అందరం కలిసి పండుగలు జరుపుకోవడం భారతీయ సంస్కృతికి అసలైన అర్థం. ఉప్పరపల్లిలో కనిపిస్తున్న ఈ ఐక్యత ప్రతి గ్రామానికి ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామ అభివృద్ధి, సామాజిక ఐక్యతకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ ఆధ్యాత్మిక వేడుకలో ముస్లిం కుల పెద్దలు మహమ్మద్ అమిరుద్దీన్, మహమ్మద్ పర్వేజ్ ఆలం (మొల్సబ్), మహమ్మద్ షబ్బీర్, రియాజ్, అజ్మాత్, గోర్మియా, అల్లవుద్దీన్, ఆజ్మీయా, రహీంపాషా, సలీం పాషా, యాకుబ్, సర్వల్, రజాక్, గౌస్, నజీర్, సలీం తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీతా కుమార స్వామి, పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పలుస వెంకన్న, నలకుర్తి ఉప్పలయ్య, పందిరి రాజు, పబ్బతి సారంగం, తండా శ్రీనివాస్, పలుస సంపత్, కోమాకుల రమేష్, బోనగిరి వీరయ్య, టేకుల మల్లారెడ్డి, అడపా రమేష్, ఎటు రోజు పరిపూర్ణ చారి, వత్సల సాంబయ్య, ఎసల్ల రాజు, జీజుల సందీప్, గుండా కార్తీక్, గై వెంకన్న, శాగంటి రాములు, శాగంటి శ్రీనివాస్, ఎసల్ల సత్యం, తండా వెంకటేశ్వర్లు, బండారు అనిల్, మంద విక్రమ్, కంది సుధాకర్, పోలపాక ఉప్పలయ్య, రాజబోయిన యాదగిరి, కంచ కట్టయ్య, రవిచంద్ర, ఆవుల బాబు, ముదురుకోల రమేష్, పోల్దాసు సూరయ్య, బండారు వేణు, ముదురుకోల సంతోష్, పలుస నాగేష్ తదితరులు పాల్గొన్నారు.ఉప్పరపల్లిలో జరిగిన ఈ 'దావతే ఇప్తార్' కేవలం విందు కార్యక్రమం కాకుండా, మానవత్వం, పరస్పర గౌరవం, ఐక్యత అనే విలువలకు ప్రతీకగా నిలిచి, ప్రతి ఒక్కరి హృదయాల్లో స్ఫూర్తిని నింపింది. ఇది నిజంగా మతాల మధ్య సేతగా నిలిచిన ఒక అద్భుతమైన సామాజిక సంబరంగా నిలిచిపోయింది.

# వేద జ్యోతిష్య రంగంలో అరుదైన ఘనత ఎం. సంతోష్ కుమారాచార్యకు అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్

**22 ఏళ్ల అంకితభావ సేవలకు అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఘన సత్కారం**

**వేద శాస్త్రాల ప్రచారం, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో విశిష్ట పాత్ర**

**సంప్రదాయంఆధునికత కలయికతో వేలాది మందికి జీవన దిశానిర్దేశం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 21:** హైదరాబాద్ వేద జ్యోతిష్యం, వేద పూజా విధానాల్లో విశిష్ట సేవలందిస్తూ సమాజానికి ఆధ్యాత్మిక దారిదీపంగా నిలిచిన ప్రముఖ జ్యోతిష్య నిపుణుడు ఎం. సంతోష్ కుమారాచార్యకు అంతర్జాతీయ వేదికపై గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. వేద శాస్త్రాల అభివృద్ధి, పరిరక్షణలో ఆయన చేసిన అసాధారణ కృషిని గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ, ఆయనకు ప్రతిష్టాత్మక లి"గౌరవ డాక్టరేట్"లిను ప్రదానం చేసింది. ఈ అవార్డు ఆయనకు మాత్రమే కాకుండా వేద సంప్రదాయాలకు దక్కిన గౌరవంగా భావించబడుతోంది. గత 22 ఏళ్లుగా వేద జ్యోతిష్య శాస్త్రంలో లోతైన అధ్యయనం, పరిశోధనలతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని సమన్వయం చేస్తూ ఎం. సంతోష్ కుమారాచార్య అనేక మంది జీవితాల్లో వెలుగునింపారు. వ్యక్తిగత సమస్యల పరిష్కారం నుంచి ఆధ్యాత్మిక సమతుల్యత సాధన వరకు ఆయన అందించిన మార్గదర్శకత్వం వేలాది కుటుంబాలకు దిశానిర్దేశం చేసింది. సరళమైన భాషలో గంభీరమైన వేద జ్ఞానాన్ని అందించే ఆయన శైలి అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంది.



సంప్రదాయాన్ని కాపాడుతూ, ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వేద జ్ఞానాన్ని మలచడంలో ఆయన చేసిన కృషి విశేషం. వేద పూజా విధానాలు, జ్యోతిష్య సిద్ధాంతాలను శాస్త్రీయ దృక్పథంతో వివరిస్తూ యువతలో అవగాహన పెంచడం ద్వారా సమాజంలో విశ్వాసాన్ని బలోపేతం చేశారు. **"బాధ్యత మరింత పెరిగింది" సంతోష్ కుమారాచార్య** ఈ సందర్భంగా ఎం. సంతోష్ కుమారాచార్య భావోద్వేగంతో మాట్లాడుతూ:"వేద శాస్త్రాలు మన సంస్కృతికి మూలాధారం. వాటిని కాపాడటం, ప్రజలకు సరైన రీతిలో అందించడం నా జీవిత లక్ష్యం. ఈ గౌరవ డాక్టరేట్ నాకు వచ్చిన గుర్తింపు మాత్రమే కాదు ఇది నా బాధ్యతను మరింత పెంచిన దైవానుగ్రహం" అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ:"నేటి తరం వేగవంతమైన జీవితంలో ఆధ్యాత్మిక సమతుల్యత చాలా అవసరం. వేద జ్యోతిష్యం కేవలం భవిష్యత్తు చెప్పడమే కాదు, జీవన విధానాన్ని సరిచేసే శాస్త్రం. ప్రతి మనిషి తన జీవితంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి వేద జ్ఞానం ఎంతో సహాయపడుతుంది" అని వివరించారు. ఇంకా ఆయన స్పష్టం చేస్తూ: "భవిష్యత్తులో వేద జ్యోతిష్యం, పూజా విధానాలపై మరింత లోతైన పరిశోధనలు చేస్తూ, యువతలో ఆసక్తి పెంపొందించడం నా ప్రధాన ధ్యేయం. సంప్రదాయం మరియు శాస్త్రీయత కలిసినప్పుడే సమాజం నిజమైన శాంతి, సంతోషాన్ని పొందుతుంది" అని పేర్కొన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ ద్వారా ఎం. సంతోష్ కుమారాచార్య సాధించిన ఈ ఘనత వేద శాస్త్రాల ప్రాధాన్యతను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ప్రతిష్టించింది. ఆయన విజయగాథ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.



# సీతారాములా కల్యాణ మహోత్సవ ఏర్పాట్ల కొరకు సమావేశంనికీ హాజరైన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**● మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 21:** వరంగల్ జిల్లా నెక్కొండ స్థానిక రామాలయం లో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ నెల 27వ తేదీన జరగబోయే శ్రీ సీత రాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్ల కొరకు ప్రత్యేక సమావేశం జరిగింది ఇట్టి సమావేశం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి దొడ్డ విజయ్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, ఆలయ ధర్మ కర్తలు గుంటుపల్లి ప్రభాకర్ రావు, కొంగర వేణు కొత్తకొండ గణేష్ రాపాక అనిల్ ఆలయ అర్చకులు బూర్గుపల్లి వెంకటశాస్త్రి శ్రవణ్,డీంగరి పవన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి, గరికపాటి కృష్ణ రావు బండి భాస్కర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్ మౌటం మౌనిక వార్డు నెంబర్ యాట శ్రావని- వినీత్ లు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు తోటి జర్నలిస్టుల సందడి

**● రంజాన్ సందర్భంగా బిర్యానీ విందుతో ఆత్మీయ సమ్మేళనం**

**● స్నేహభావంతో జర్నలిస్టుల రంజాన్ సెలబ్రేషన్స్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి21:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మీడియా మిత్రుల మధ్య స్నేహభావం, ఆనందం వెల్లివిరిసింది. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని వి5 మీడియా జర్నలిస్ట్ ఖాజా సోహెల్ నివాసంలో జర్నలిస్టులు ప్రత్యేకంగా చేరుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాజా సోహెల్ తన ఇంటిలో ఏర్పాటు చేసిన ఆతిథ్యం అందరినీ ఆకట్టుకుంది. రుచికరమైన బిర్యానీ, స్వీట్స్‌తో విందుతో అతిథులను ఆత్మీయంగా పలకరించారు. భోజనాలను ఆస్వాదించిన మీడియా మిత్రులు, ఆయన కుటుంబానికి అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశం జర్నలిస్టుల మధ్య ఐక్యతను మరింత బలపరిచింది. రంజాన్ పర్వదినం సందర్భంగా ఇలాంటి సమావేశాలు పరస్పర అనుబంధాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అదేవిధంగా, నెలరోజులపాటు కఠినమైన దీక్షలతో, భక్తిశ్రద్ధలతో అల్లాను ఆరాధించి రంజాన్ పండుగను సోదరభావంతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని జర్నలిస్టు మిత్రులు పేర్కొన్నారు. ఈ పర్వదినం సమాజంలో ఐక్యత, ప్రేమ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు రాకేష్, భైరమోని మహేష్, సాయి నాథ్ రెడ్డి, ఎస్పీ బాలు, నరసింహ, దిర్శనం శంకర్, కృష్ణ, రవి, వానరసి జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైకాని నరసింహ మరణం పార్టీకి తీరని లోటు

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 21:** నిబద్ధత గల కమ్యూనిస్టు కార్యకర్త బైకాని నర్సింహా అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. పల్లివాడ సిపిఎం సీనియర్ నాయకుడు, హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బైకాని నరసింహ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా వారి మృతదేహానికి పూలమాలవేసి సిపిఎం మండల నాయకత్వంతో జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసింహ సిపిఎం నిబద్ధత గల కార్యకర్తగా గ్రామంలో సిపిఎం చేసే ప్రజా పోరాటాల్లో ముందుంటూ అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం జరిగిందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, హమాలి యూనియన్ లో కీలక పాత్ర పోషించడం జరిగిందని. గ్రామంలో ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. కడదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించి నిజాయితీగా పార్టీ కార్యకర్తగా ముందుకు నడిచాడని ఈ తరుణంలో రోడ్డు



ప్రమాదంలో మృతి చెందడం గ్రామ ఉద్యమానికి కాకుండా మండల ప్రజా ఉద్యమానికి కూడా తీరనిలోటని తన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, నాయకులు కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, తొలుపునూరి శ్రీనివాస్,ఉపసర్పంచ్ పావిరాల





మత్స్యగిరి,ముక్కముల మల్లేష్,శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, మునికుంట్ల లెనిన్, గోగు లింగస్వామి, జనపాల లక్ష్మణ్, వార్డు సభ్యులు గట్టు ఉపేందర్,దండిగ నరసింహ,తోలుపునూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేములకి శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్త టూరు



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 21:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి ప్రభుత్వ విప్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారుఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జేట్టి .కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల. మత్స్యగిరి వార్డు మెంబర్స్భైరబోయిన. నరసింహ మేడి. నరసింహ గడ్డమీది రాంబాబు భైరబోయిన గోపాలకృష్ణ జంగిలి .నిఖిల్భైరబోయిన పాండు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 21:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక వెంకటాపురం రోడ్డులోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పవిత్ర నమాజ్ నిర్వహించారు. ఈ వేడుకల్లో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక నూతన పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. 16వ వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ కూడా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు, శనివారం ఉదయం 9:30 గంటలకు ఈద్గాలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరగడానికి సహకరించిన







మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, స్థానిక పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బందికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు మౌలానా పాషా, షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి అమీర్, సహాయ కార్యదర్శులు యాకుబ్ పాషా, చాంద్ పాషా, కోశాధికారి గౌస్, కమిటీ సభ్యులు అమినుల్ ఇస్లాం, సలాం పాషా, ఇజాస్, అబ్దుల్ గని, మాజీ కోఆప్షన్ సభ్యులు జలీల్ మరియు ఇతర మత పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# V5 జర్నలిస్టు ఖాజా సోహెల్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని V5 జర్నలిస్టు ఖాజా సోహెల్‌కు మాజీ కేశంపేట్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సౌహార్దం, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఖాజా సోహెల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని, ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా పరస్పర అభివాదాలు, స్నేహపూర్వక చర్చలు జరిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ఐక్యత, శాంతి, సహనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని నాయకులు సూచించారు. ఈ సమావేశం స్నేహభావానికి ప్రతీకగా నిలిచింది. స్థానికంగా పలువురు జర్నలిస్టులు, మిత్రులు కూడా పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.



